క్లుప్తంగా

రేపు మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష

వీర్నపల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6వతరగతిలో 100 సీట్లు, 7, 8, 9, 10 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్లకు ప్రవేశ పరీక్ష ఆదివారం మోడల్ స్కూల్లో ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ శుక్రవారం తెలిపారు. 6వతరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7, 8, 9, 10 తరగతుల వారికి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకుంటుందన్నారు.

28 నుంచి సువార్త మహాసభలు

సిరిసిల్ల: సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏప్రిల్ 28, 29ల్లో సువార్త మహాసభలు జరుగుతాయని ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ శుక్రవారం తెలిపింది. యేసుక్రీస్తు సువార్త మహాసభల్లో పాస్టర్ బి.జెర్మియా పాల్గొంటారని, జిల్లాలోని వారంతా ఈ సభలకు హాజరు కావాలని కోరింది.

యువత స్వయం ఉపాధి పొందాలి


ఫుడ్ కోర్టును ప్రారంభిస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ: నేటి యువతరం స్వయం ఉపాధి మార్గాలు వెతుక్కొని కుటుంబాల పోషణలో భాగం పంచుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఆహా హోమ్ టౌన్ ఫుడ్ కోర్టును ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మాధవితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. నిర్వాహకుడు మొట్టల మహేశ్‌ను అభినందించారు. తోట రాంకుమార్, కనికరపు రాకేశ్, బింగి మహేశ్, నరాల శేఖర్, చంద్రగిరి శ్రీనివాస్, టౌన్ సీఐ వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట: తెనుగువారిపల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎండాకాలంలో దొంగతనాలు జరిగే అవకాశమున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలరాజు, గ్రామ పోలీసు అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథం ప్రారంభం

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో ఈనెల 30న నిర్వహించే మహనీయుల జయంతోత్సవం సభ సందర్భంగా ప్రచార రథాన్ని శుక్రవారం పెద్దలింగాపురంలో ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తిరిగి ప్రచారం చేసేందుకు, పెద్దసంఖ్యలో జన సమీకరణ చేసేందుకు ప్రచార రథాన్ని సమకూర్చుకున్నట్టు నాయకులు తెలిపారు. సభ కమిటీ కన్వీనర్ సావనపెల్లి రాకేశ్, పసుల బాలరాజు, గన్నేరం నరసయ్య, పసుల వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు వేడుకలు

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం డిగ్రీ ఫైనలియర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, అధ్యాపకులు విద్యార్థులకు భవిష్యత్ మార్గనిర్దేశనం చేశారు. ఎర్ర రామేశం పంతులు మెమోరియల్ ట్రస్టు వారు కళాశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.

వాటర్ ప్లాంట్‌కు మరమ్మతు చేయాలి

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మూలకు పడ్డ మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతు వెంటనే చేయించాలని గ్రామస్తులు, బీజేపీ నాయకులు శుక్రవారం కార్యదర్శి రామకృష్ణకు వినతిపత్రం సమర్పించారు.

మేడే విజయవంతం చేయాలి

బోయినపల్లి: మేడే విజయవంతం చేయాలని రూపొందించిన కరపత్రాన్ని వెంకట్రావుపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం, హమాలీ, బీడీ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, కొత్తపేట గ్రామంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, మిడ్‌డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్, మల్లేశం, రాజయ్య, దుర్గయ్య, నర్సయ్య, శ్రీనివాస్, శంకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కోరెం గ్రామంలో హమాలీ సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే కరపత్రం ఆవిష్కరించారు. గురజాల శ్రీధర్, సంబు ఐలేందర్, ఇస్తారి, మేకల శ్రీను, మహేందర్, పెద్దిగారి అశోక్, ఎండీ రహీం, రాగుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫాజుల్‌నగర్‌లో వైద్యశిబిరం

వేములవాడరూరల్: ఫాజుల్‌నగర్‌లో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు ఈ శిబిరాన్ని ఉస్మానియా యూనివర్సిటీ నెఫ్రాలజీ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయికాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమ, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కొండల్‌రావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏంజలీనా సందర్శించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి పలు సూచనలు చేసి వారి నుంచి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు.

పంచాయతీ ఆదాయానికి గండి

- ఏడాదిగా కూరగాయల అంగడి టెండర్ పిలవని వైనం


ఇల్లంతకుంట కూరగాయల అంగడి

ఇల్లంతకుంట: గత సంవత్సరం ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు సంవత్సరకాలంగా ఇల్లంతకుంట కూరగాయల అంగడి టెండర్ పిలవకపోవడంతో.. అంగడి ఆదాయం రాక గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి పడినట్టయ్యింది. ఇల్లంతకుంట కూరగాయల అంగడి ప్రతి గురువారం జరుగుతుంది. మండలంలో పేరెన్నికగన్న కూరగాయల అంగడి ఇది. 2023 ఏప్రిల్‌లో టెండర్ పాట పాడి ఎండీ నయీం రూ.4లక్షల3వేలకు కూరగాయల అంగడి దక్కించుకున్నాడు. 2024 మార్చి వరకు సంవత్సరంపాటు అతడు కూరగాయల మార్కెట్లో వ్యాపారుల వద్ద రుసుము వసూలు చేసుకున్నాడు. 2024 ఏప్రిల్‌లో టెండర్ ప్రక్రియ చేయలేదు. 2024 ఆగస్టు 5న మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో కూరగాయల అంగడి టెండర్ నిర్వహించారు. టెండర్ ధర రూ.3లక్షల53వేలు నిర్ణయించారు. టెండర్‌లో పాల్గొన్నవారు ఏడు నెలల కాలానికి ఇంత పెద్ద మొత్తం ఎక్కువవుతుందని టెండర్‌లో పాట పాడక తిరిగి వెళ్లారు. తర్వాత కొన్ని రోజులకు ఓ ప్రైవేటు వ్యక్తికి కూరగాయల అంగడి రుసుము వసూలు చేసుకోవడానికి గ్రామ పంచాయతీ అనధికారికంగా అనుమతిచ్చింది. కొన్ని నెలల అనంతరం మరో వ్యక్తి కూరగాయల అంగడి వసూలు చేసుకోవడానికి అవకాశమివ్వాలని అడగగా.. అతడికి జనవరి రెండో వారంలో పంచాయతీ అధికారులు అనుమతిచ్చారు. ఈ వ్యవహారంపై మరో వ్యక్తి కూడా కావాలని వెళ్లగా.. కూరగాయల అంగడిలో ఎవరూ పైసలు వసూలు చేయొద్దని పంచాయతీ అధికారులు సదరు వ్యక్తులకు తెలిపారు. అంగడిలో వ్యాపారుల వద్ద ఎవరు కూడా రుసుము వసూలు చేయకపోవడంతో గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి పడ్డట్టయింది. సంవత్సరకాలంపాటు కూరగాయల అంగడి ఆదాయం పంచాయతీకి చెందకపోవడంతో.. ఆదాయానికి గండి పడ్డట్టయిందని గ్రామ ప్రజలంటున్నారు.

రూ.5వేలు వస్తాయి



ప్రతి గురువారం అంగడికొచ్చే వ్యాపారుల వద్ద రూ.5వేల వరకు రుసుము వసూలౌతుంది. పండుగ రోజుల్లో రూ.6వేల వరకు వస్తాయి. టెండర్లలో ఒకసారి లాభం ఉంటుంది. మరోసారి నష్టం కూడా వస్తుంది.

– ఎండీ నయీం, గతంలో టెండర్ పాడిన వ్యక్తి

నోటీసులు జారీ



ఇన్‌చార్జి కార్యదర్శిగా ఉన్నా. గతంలో ఏం జరిగిందో తెలియదు. కూరగాయల అంగడి కోసం గురువారం టెండర్ జారీ చేశా.

– సంధ్య, ఇల్లంతకుంట పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి



సిరిసిల్ల: పట్టణంలోని పెద్ద బజారు హనుమాన్ గుడి ఎదుట వీధిలో సురసుర చెస్ట్ ఆస్పత్రి ముందు నడి రోడ్డుపై ప్రమాదకరమైన మ్యాన్ హోల్ ఉంది. మురుగు కాల్వ కోసం ఏర్పాటు చేసిన ఆ మ్యాన్ హోల్‌పై సిమెంట్ దిమ్మె వేయాల్సి ఉండగా.. సగం విరిగిన ఓ బండరాయిని పెట్టారు. ఆ వీధిలోకి ఎవరైనా కొత్తవారు పరధాన్యంగా వస్తే.. ప్రమాదం గ్యారంటీ. ఇంతటి ప్రమాదం పొంచి ఉన్నా.. మ్యాన్ హోల్‌పై రక్షణ చర్యలు తీసుకోకపోవడం దారుణం.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మున్సిపల్ కమిషనర్, సిరిసిల్ల, సెల్ నంబర్: 9849905879

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626


సిరిసిల్లలో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో..


వేములవాడలో మౌనం పాటిస్తున్న ముస్లింలు


ఇల్లంతకుంట: మౌనం పాటిస్తున్న ముస్లింలు


సుద్దాలలో..


తంగళ్లపల్లి మసీద్‌లో నివాళి అర్పిస్తున్న ముస్లింలు

ఉగ్రదాడిపై నిరసన

సిరిసిల్ల టౌన్: పహల్గాంలో 26 మందిని బలిగొన్న ఉన్మాదులను తుదముట్టించాలని సిరిసిల్ల మసీద్ కమిటీ నాయకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నల్ల రిబ్బన్లతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. సయ్యద్ సమీ, సలీం, సయ్యద్ సమద్, సత్తార్, మునీర్, ముజీబ్, సోహెల్, ఫయాజ్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. నల్ల నాగిరెడ్డి, ఎగుమామిడి కృష్ణారెడ్డి, మడుపు ప్రమోద రెడ్డి, నరెడ్ల రాఘవరెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి, డబ్బు తిరుపతిరెడ్డి, గడ్డమీద ప్రసాద్‌రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు.

వేములవాడ: పట్టణ ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించారు. ముస్లిం టౌన్ కమిటీ అధ్యక్షుడు అక్రమ్‌పాషా, కార్యదర్శి షాహిద్, కోశాధికారి ముషాహిద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో జర్నలిస్టులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. పుట్టపాక లక్ష్మణ్, మహేశ్ పాల్గొన్నారు.

కోనరావుపేట: సుద్దాల మసీదులో నిరసన వ్యక్తం చేశారు. వివిధ గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద హిందువులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలోని జమా మసీదు ఎదుట మండల ముస్లింలు శుక్రవారం ర్యాలీ తీశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎండీ నయీమ్, సాదుల్, అజీమ్, పహీం, ఇమ్రాన్, ఆసిఫ్ రజా, అశ్వక్, బబ్లు, జావిద్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, గాలిపల్లి గ్రామాల్లో హిందూ ఐక్య సంఘాల వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహేశ్‌రెడ్డి, శ్రీనివాస్, సుమన్, ఈదుల రవీందర్‌రెడ్డి, కట్ట ఎల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, పరశురాం, రాజేశ్వరశర్మ, కొట్టే వెంకటి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని మదీనా మసీద్‌లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ మాట్లాడుతూ.. ఉగ్ర దాడి మృతులకు నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించామని తెలిపారు. మదీనా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఖాసీం గౌసుద్దీన్, హైదర్ బాబా, మౌలానా అక్రమ్ రాజా, ఇమామ్ సలీం ఖాలీద్, మహమూద్, రఫీక్, ఇమామ్, జానీ, ఉస్మాన్, హసేన్, నజీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: పహల్గాం లాంటి దురదృష్టకర సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో సోషల్ మీడియాపై పోలీసులు గట్టి నిఘా పెట్టాలని రాచర్ల బొప్పాపూర్ మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే సాహెబ్ ఎస్పీని కోరారు. బొప్పాపూర్ మసీద్‌లో నివాళి అర్పించారు. మసీద్ కమిటీ సభ్యులు అస్లాం, షాకీర్, జకీర్, సద్దాం, షౌకత్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

సోమవారం మండల బంద్‌కు హిందూ ఉత్సవ సమితి సభ్యులు పిలుపునిచ్చారు.

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి


రుద్రంగిలో కొనగోలు కేంద్రం పరిశీలిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి: వరి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలింపు నిమిత్తం లారీలను కేటాయించామన్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందొద్దని, వరి ధాన్యం తడవకుండా అన్ని సెంటర్లలో టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, డీసీసీ కార్యదర్శులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, నాయకులు గండి నారాయణ, గడ్డం స్వామి, శ్రీనివాస్ తదితరులున్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


మాట్లాడుతున్న ప్రవీణ్ జే టోని

తంగళ్లపల్లి: రైతాంగానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉందని, పండించిన ధాన్యం దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతన్నలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సును శనివారం మండల కేంద్రంలో విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్నారన్నారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, ఉపాధ్యక్షుడు మునిగెల రాజు, మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు పర్శరాములు, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, మందాటి తిరుపతియాదవ్, భరత్‌గౌడ్, ఎడ్ల తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై చర్య తీసుకోవాలి


మాట్లాడుతున్న గర్జనపల్లి గ్రామస్తులు

వీర్నపల్లి: వన్‌పల్లి రూట్ మీదుగా నడిచే ఆర్టీసీ బస్సును ప్రయాణికుల సౌకర్యార్థం నడపాల్సింది పోయి ప్రయాణికులతో దురుసుగా మాట్లాడుతూ.. దుర్భాషలాడుతూ ప్రయాణికులు దిగాల్సిన చోటు కాకుండా వేరే చోట దించడం ఏమిటని శుక్రవారం గర్జనపల్లి గ్రామస్తులు వాపోయారు. ఆర్టీసీలో చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆపబడును అని రాసి పెట్టడం రాతలకే పరిమితమయ్యేటట్లు చేస్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాంచందర్‌నాయక్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. గజ్జెల ప్రశాంత్, గజ్జెల అశోక్, నగరపు పోచయ్య, లంక రాజయ్య, దోమకొండ స్వామి, మల్యాల గోవర్ధన్, లింగంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


సారంపల్లిలో కరెంట్ పోల్‌ను చూస్తున్న వాహనదారులు


బోయినపల్లి: విద్యుత్ పోల్‌ను ఢీకొన్న కారు

కరెంట్ పోల్‌ను ఢీకొన్న కార్లు

తంగళ్లపల్లి: సారంపల్లి ప్రధాన రహదారిపై శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. మధ్యాహ్నం సిద్దిపేట నుంచి సిరిసిల్ల వైపు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు అదుపుతప్పి ప్రధాన రహదారి పక్కనే ఉన్న కరెంట్ పోల్‌ను వేగంగా ఢీకొట్టి కొద్ది దూరం వెళ్లి ఆగిపోయింది. కరెంట్ పోల్ విరిగి రోడ్డు పక్కన పడిపోయింది. ఎటువంటి విద్యుదాఘాతం జరగకపోవడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న వారికి కూడా ఎటువంటి ప్రమాదం జరగలేదు. సెస్ సిబ్బంది మరమ్మతు పనులు చేపట్టారు. తంగళ్లపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బోయినపల్లి: కరీంనగర్–సిరిసిల్ల ప్రధాన రహదారిలో నీలోజీపల్లి ఆర్‌అండ్ఆర్‌కాలనీ పెట్రోల్ బంక్ ఏరియాలో విద్యుత్ పోల్‌ను కారు ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. జనగామ్‌కు చెందిన ముగ్గురు కరీంనగర్ నుంచి వేములవాడ వైపు గురువారం రాత్రి కారులో వెళ్తున్నారు. నీలోజీపల్లి ధాయ్ బస్టర్, పెట్రోల్ బంక్ పరిసరాల్లో ఉన్న విద్యుత్ పోల్‌ను కారు ఢీకొంది. దీంతో విద్యుత్ పోల్ విరిగిపోయింది. కొదురుపాక, నీలోజీపల్లి గ్రామాల్లో గురువారం రాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఇంటర్ టాపర్‌కు సన్మానం


రిహాన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ రిహాన్ ఇంటర్ ఫలితాల్లో 982 మార్కులు సాధించి టాపర్‌గా నిలువగా.. శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదివిన రిహాన్ అత్యధిక మార్కులు సాధించగం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సాయి, ప్రేమ్, శ్రీనివాస్, బాబయ్య, పర్శరాములు, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, నాయకులు రఫిక్, గంట వెంకటేశ్‌గౌడ్, గుర్రపు రాములు, మహమ్మద్ రఫీ తదితరులున్నారు.

విద్యార్థులకు..

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది సన్మానించారు. కుమ్మరవేణి సాగర్ 986, పి.ఉదయశ్రీ 918, శ్రీమహాలక్ష్మి 842, వి.వినయ్ 778, బి.అనిల్ 635 మార్కులు సాధించగా.. వీరిని అధ్యాపక బృందం అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.దేవరాజం, లక్ష్మణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్


చెక్కులు అందిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు అన్నారు. శుక్రవారం సారంపల్లిలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కాంగ్రెస్ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల భరత్‌గౌడ్, నాయకులు సుంచుల కిషన్, గడ్డమీది శ్రీనివాస్, సిరిసిల్ల దేవదాస్, కునవేణి వినోద్, కోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత


చెక్కులు అందజేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

వీర్నపల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మి చెక్కులను ఇన్‌చార్జి తహసీల్దార్ ముక్తార్ పాషా, ఇన్‌చార్జి ఎంపీడీవో వాజిద్ శుక్రవారం అందజేశారు. 25 మంది లబ్ధిదారులకు అందించామని తెలిపారు. సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం మాట్లాడారు. ఏవో జయ, ఆర్ఐ శివకుమార్, ఏఎంసీ చైర్మన్ రాములునాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు బి.తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ చంద్రమౌళి, మదన్‌లాల్, నందగిరి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపాకలో డీటీఆర్‌లు ఏర్పాటు



ఇల్లంతకుంట: రేపాకలో లోవోల్టేజీ సమస్య ఉన్నందున మూడు డీటీఆర్‌లు(డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్) శుక్రవారం సెస్ సిబ్బంది ఏర్పాటు చేశారు. గ్రామంలో లోవోల్టేజీ సమస్య ఉందని కాంగ్రెస్ గ్రామ నాయకుడు ఖాత మల్లేశం ఇల్లంతకుంటలో కన్స్యూమర్ గ్రీవియన్స్ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ నిజామాబాద్ వారు రెండు నెలల క్రితం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిర్యాదు చేశారు. పరిశీలించిన అధికారులు శుక్రవారం రూ.3.60లక్షల విలువైన డీటీఆర్‌లను ఏర్పాటు చేశారని మల్లేశం తెలిపారు.

బీఆర్ఎస్ రజతోత్సవాలకు తరలిరండి


మాట్లాడుతున్న నాయకులు

ముస్తాబాద్: బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు సబ్బండ వర్గాలు తరలిరావాలని పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి కోరారు. ముస్తాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, నల్ల నర్సయ్య, ముక్క మల్లయ్య, చెవుల మల్లేశ్, సంతోష్‌రావు, ఆనంద్‌రావు, స్వామి, మనోహర్, అన్వర్, శెరయ్య, బాలయ్య, జహంగీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న యువ వికాసం ఇంటర్వ్యూలు

ఎల్లారెడ్డిపేట: రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు శుక్రవారం కొనసాగాయి. నారాయణపూర్, గుండారం గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీయువకులను మండల అధికారులు ఇంటర్వ్యూ చేశారు. ఎంపీడీవో సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ తల్లికి పుస్తె మెట్టెల అలంకరణ


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లోని గ్రామ దేవత నల్ల పోచమ్మ తల్లికి గ్రామస్తులు, గ్రామ పెద్దల సమక్షంలో కొత్తగా పుస్తె మెట్టెలు చేయించి శుక్రవారం అమ్మవారికి అలంకరించారు. ఉదయం ఆలయంలో వేద పండితులు వేణుగోపాలచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు మోతే మధుసూదన్‌రెడ్డి, గ్రామ పెద్దలు లద్దునూరి హన్మండ్లు, లద్దునూరి లచ్చయ్య, మోతే మల్లారెడ్డి, మోతే నర్సింహారెడ్డి, నిమ్మ మాల్లారెడ్డి, మోతే వేణురెడ్డి, లద్దునూరి సుదర్శన్, నల్ల పర్శరాములు, శంకర్‌రెడ్డి, మల్లేశం తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వీర్నపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు న్యాత నర్సయ్య డిమాండ్ చేశారు. మండల గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న వారిని పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ముందస్తు అరెస్ట్ హేయమైన చర్య అని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి వినీత్, మాజీ మండల అధ్యక్షుడు నర్సయ్య, కార్మికుడు రమేశ్ తదితరులున్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి


నివాళి అర్పిస్తున్న సత్యనారాయణగౌడ్

ఎల్లారెడ్డిపేట: జిల్లాలోని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ కోరారు. మండలంలోని దుమాలలో ఇప్ప వజ్రమ్మ–నారాయణరెడ్డి స్మారక గ్రంథాలయాన్ని శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయానికి అవసరమున్న ఫర్నీచర్, పుస్తకాలు, వసతులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సత్యనారాయణగౌడ్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, ఏజీపీ కృష్ణ, కార్యదర్శి మహేందర్, రిటైర్డ్ ప్రొఫెసర్ బద్దిపడిగే శివారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, అందె సతీశ్, కదిరే శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.